నేడు అల్లాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాక్‌గార్డెన్ పార్కు, సున్నం చెరువు పార్కు, తులసీనగర్‌లలో ఈనెల 10వ తేదీన ఉదయం 8.30 గంటలకు ఎమ్మెల్యే కృష్ణారావు పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, ఏరియా సభ్యులు, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నేత సంజీవరావు

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు ఈనెల 15న నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నేత బి. సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకల పోస్టర్‌ను బాలానగర్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, యాదగిరి, రజిత, అల్లాపూర్ ఎం. నరసింహ యాదవ్, మోతీనగర్ ఎస్. మోహన్‌రావు, మూసాపేట బోజమ్మ, చందు, గోపాల్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్‌ను ఆదుకున్న కార్మిక నేత రవిసింగ్

మూసాపేట: బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియాలో ప్రీతం ఆర్ఎంసీ రెడిమిక్స్ కంపెనీలో డ్రైవర్‌గా మసూర్ అస్లాం డ్రైవర్‌గా కొన్నేళ్లుగా పనిచేస్తున్నాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల పని మానేశాడు. దీంతో డ్రైవర్‌కి రావాల్సి రెండు నెలల జీతం ఇవ్వకుండా యజమాని దుర్భాషలాడుతూ ఇబ్బంది పెట్టాడు. దీంతో అతడు స్నేహితుల ద్వారా బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నేత రవిసింగ్‌ను కలిసి తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. దీంతో ఆయన స్పందించి రెడిమిక్స్ యజమానితో చర్చించి డ్రైవర్‌కు రావాల్సిన రెండు నెలల జీతాన్ని ఇప్పించారు. దీంతో న్యాయం చేసిన కార్మిక నేత రవిసింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీయర్ లైఫ్ క్లబ్ ప్రారంభం



లైఫ్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్, న్యూ రామారావునగర్‌లో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ నిర్మించిన సహృదయా ఎంపవరింగ్ సీనియర్ సిటిజన్ ఫర్ ఏ హెల్తియర్ అండ్ హ్యాపీయర్ లైఫ్ క్లబ్–1ను నిర్మించింది. కార్పొరేటర్ సబిహా బేగం మంగళవారం క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వృద్ధుల సాధికారత కోసం, శారీరక శ్రేయస్సును మెరుగుపర్చడానికి ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ టీం సభ్యులు, నాయకులు నాగుల సత్యం, రామ్‌రెడ్డి, ఇస్మాయిల్, అమరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సన్మానిస్తున్న సత్యనారాయణ

ఓల్డ్ బోయిన్‌పల్లి: కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీగణేష్‌ను మంగళవారం అంజయ్యనగర్ రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను శాలువా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 21వ తేదీన రిటైల్ మార్కెట్‌లోని కనకదుర్గ ఆలయ బోనాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రిటైల్ మార్కెట్ కమిటీ ప్రతినిధులు రమేష్, నిమ్మకాయల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



రాయదుర్గం: నానక్‌రాంగూడలోని పోచమ్మ దేవాలయ అభివృద్ధికి స్థానిక యువత విరాళం అందించారు. స్థానికంగా ఉండే యువకులు చందాలను పోగు చేసి రూ.55,501లను ఆలయ ధర్మకర్తలు ఎస్ నర్సింహారెడ్డి, ముత్యంరెడ్డిలకు మంగళవారం చెక్కు రూపంలో అందజేవారు. ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనులకు ఈ నిధులను వినియోగించుకోవాలని కోరారు. నిధులను అందించిన వారిలో స్థానిక బొర్రాఅరవింద్, బి కిరణ్‌గౌడ్, కొత్తపల్లి సంజీవరెడ్డి, కుర్మా శ్రీనివాస్‌యాదవ్, బొర్రాతులసి, కె హరీష్‌గౌడ్, బొర్రాప్రశాంత్, ఎస్ భానుప్రకాశ్ రెడ్డి, ఎస్ నరేందర్‌రెడ్డి, బొర్రా నాగార్జున, మేకల చైతన్య, ఎస్ మహేష్‌గౌడ్ ఉన్నారు.

బెటాలియన్‌లో వన మహోత్సవం



గచ్చిబౌలి: కొండాపూర్‌లోని టీఎస్ఎస్‌పీ 8వ బెటాలియన్‌లో మంగళవారం వనమహోత్సవాన్ని చేపట్టారు. కమాండెంట్ సన్నీ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బెటాలియన్‌లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి.వి.రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు రెహమాన్, సీతారాం, నాగభూషణం, రాంబాబు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయండి

జెడ్‌సీ అపూర్వ్ చౌహాన్‌తో ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్‌పల్లి జెడ్‌సీ అపూర్వ్ చౌహాన్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పెండింగ్ పనులను పూర్తి చేయంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసి కోరారు. ఈ సందర్భంగా జోనల్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. వర్షాకాలంలో నెలకొనే సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జెడ్‌సీ దృష్టికి తీసుకొచ్చారు. చెరువులు, కుంటలలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించటం ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

నాలాల్లో వ్యర్థాలు తొలగించాలి...

నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలు తొలిగించటం ద్వారా నాలాలు పొంగిపొర్లకుండా ముురుగు పరిసర కాలనీ, బస్తీలను ముంచెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు వంద కోట్ల రూపాయలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు మొదలు పెట్టామన్నారు. ఆ పనులను సకాలంలో పూర్తి చేయకపోవటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే పెండింగ్ పనులను పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు.

ప్రొటోకాల్ విషయంలో లోటుపాట్లకు తావుండొద్దు..

నియోజకవర్గంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ల ప్రొటోకాల్ విషయంలో ఏ చిన్న లోటుపాట్లకు తావులేకుండా చూడాలని కోరారు. ప్రజాప్రతినిధుల విషయంలో అధికారులు ప్రొటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి డివిజన్ల సమస్యల పరిష్కారానికి వెచ్చించాలని జెడ్‌సీని కోరారు. కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, సబిహా బేగం, పగుడాల శిరీషా బాబూరావు, మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.



జెడ్‌సీకి సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే

నిర్లక్ష్యం వహిస్తే బదిలీ చేయండి..

కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అధికారులు తనను ఎప్పుడు పిలిచినా వచ్చేందుకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్లకు చెందిన అధికారులు ఎవరైనా పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే బదిలీ చేసి కొత్తగా సమర్థవంతమైన అధికారులను నియమించాలన్నారు.

నియోజకవర్గంలో జోనల్ కమిషనర్ పర్యటన

స్టామ్ వాటర్ డ్రైనేజీ, స్టాగినేషన్ పాయింట్ల పరిశీలన



వాటర్ స్టాగినేషన్ పాయింట్‌లను పరిశీలిస్తున్న జెడ్‌సీ అపూర్వ్ చౌహాన్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ మంగళవారం ప్రశాంత్‌నగర్ కోర్టు మార్గంలో వాటర్ లాగింగ్ ప్రాంతాన్ని సందర్శించారు. ఇటీవల నిర్మించిన వాటర్ కల్వర్టు, డబుల్ రోడ్డుకు సంబంధించిన రోడ్డు మార్గాల్లో ఉన్న వాటర్ స్టాగినేషన్ పాయింట్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సాపూర్ క్రాస్ రోడ్డులో, హోలి స్టిక్ హాస్పిటల్ మార్గంలో స్టామ్ వాటర్ డ్రైనేజీని పరిశీలించారు. అనంతరం హైదర్‌నగర్ వద్ద నిజంపేట్ రోడ్డు మార్గంలో, ఆల్విన్‌కాలనీ ఇండియన్ బ్యాంక్ వద్ద వాటర్ స్టాగినేషన్ పాయింట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్‌సీసీ పైపులైన్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీసీ క్రిష్ణయ్య, డీఈ బాలకిషన్, ఏఈలు శివప్రకాష్, శ్రావణి, రషీద్, ఏఎంఓహెచ్ మమత, ఎస్ఎస్ మనోహర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి



వివేకానందనగర్ వినాయక పార్కులో జరిగిన వన మహోత్సవంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలోని వినాయక పార్కులో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి కాలనీలో వన మహోత్సవం హరిత వైభవోత్సవంగా విరాజిల్లుతోందన్నారు. కాలనీలు, పచ్చని మణిహారంగా మారనున్నాయని తెలిపారు. కాలనీలో ప్రధాన రహదారులకు ఇరువైపులా, అంతర్గత రహదారుల్లో మొక్కలు నాటడం జరిగిందన్నారు.

◆ గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టి, మన తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని మణిహారంగా మార్చారన్నారు. అటవీ శాతాన్ని పెంచాలనే ఉద్దేశంతో తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించుకోవటంతో పచ్చదనం పరిఢవిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు యూబీడీ మేనేజర్ రఘువీర్, మాజీ కార్పొరేటర్ రంగారావు, వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, మాచర్ల భద్రయ్య, రాంచందర్, ఆంజనేయులు, చంద్రమోహన్‌సాగర్, సత్యనారాయణ, రవి, జగదీష్, ఆనంద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

తాగి గొడవ చేయొద్దని చెప్పినందుకు వ్యక్తిపై దాడి





చికిత్స చేయించుకుంటున్న కొమ్మరి సురేష్, పోలీసులు అదుపులోప్రధాన నిందితుడు హేమారావు

మూసాపేట: ఇంటి వద్ద మద్యం తాగి అల్లర్లు చేయొద్దని చెప్పినందుకు వ్యక్తిపై కక్షకట్టి పగిలిపోయిన మద్యం సీసాతో మందుబాబులు దాడి చేశాడు. ఈ సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఒకరిని అరెస్టు చేయగా మరోకరు పరారీలో ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... నెల రోజుల కిందట జనతానగర్‌కు చెందిన కొమ్మరి సురేష్ అలియాస్ ఉదయ్ ఇంటి వద్ద రాత్రి సమయంలో మద్యం సేవించి అల్లరి చేస్తుండగా మద్యం తాగి అల్లరి చేయవద్దని యాదవ బస్తీకి చెందిన హేమరావు అలియాస్ చిన్న, చిన్న స్నేహితుడు డొల్ల శ్రీశైలంకు చెప్పాడు.

◆దీంతో సురేష్‌పై కక్ష పెంచుకొని ఎలాగైన అంతం చేయాలని ప్లాన్ చేసుకొని పలుమార్లు ఫోన్ చేసి అంతు చూస్తామని బెదిరించారు. ఆదివారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో సురేష్ ఇంటివద్దకు హేమారావు, శ్రీశైలం వెళ్లి గొడవ పెట్టుకొని వెంట తెచ్చుకున్న పగిలిపోయిన మద్యం సీసాతో సురేష్ మెడపై గాయపరిచి పారిపోయారు. సురేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సురేష్ అన్న కొమ్మరి ఉపేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రధాన నిందితుడు హేమారావును అరెస్టు చేసి జైలుకు పంపామని, డొల్ల శ్రీశైలం పరారీలో ఉన్నారని ఎస్సై ప్రేమ్‌సాగర్ తెలిపారు.

వరకట్న వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య



సల్మా బేగం (ఫైల్)

మోతీనగర్: వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ సామల వెంకటరెడ్డి, మృతురాలి సోదరుడు ఎజాజ్ తెలిపిన వివరాల ప్రకారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ ఫంక్షన్‌హాల్ వెనకాల మహమ్మద్ గౌస్, సల్మా బేగం(26)లు భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తెతో కలిసి నివసిస్తున్నారు. భర్త పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు కొనసాగుతుండటంతో పాటు, అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని తెలిపారు. వేధింపులు తాళలేక మంగళవారం ఉదయం 9.30 గంటల సమయంలో అద్దెకుంటున్న ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలు సోదరుడు ఎజాజ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పంచశీల స్కూల్‌లో ఆధార్ సెంటర్ ఏర్పాటు

మూసాపేట: మూసాపేటలోని పంచశీల స్కూలులో ఆధార్‌కార్డు సెంటర్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు నాగరాజు తెలిపారు. చిన్నారుల ఆధార్‌కార్డులో మార్పులు, చేర్పులు, 5 సంవత్సరాలు దాటిని చిన్నారులకు ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

జెరిపేటి జైపాల్‌కు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల (ఎంబీసీ) అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా జెరిపేటి జైపాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం జెరిపేటి జైపాల్‌ను ఆలివ్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, యువనేత రామకృష్ణగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జేఎన్‌టీయూ వద్ద గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

కేపీహెచ్‌బీకాలనీ: విశ్వసనీయ సమాచారం మేరకు ఓ వ్యక్తి నుంచి గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌పరిధిలో చోటు చేసుకుంది. కేపీహెచ్‌బీ జేఎన్‌టీయూ వద్ద ఓ వ్యక్తి గంజాయిని విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు నిఘా వేసి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని అతనిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించవచ్చనే అభిప్రాయంతో శంషాబాద్‌లో నివాసముంటూ నిర్మాణ సంస్థలో పనిచేసే ప్రపుల్ల మండల్ (24) ఒడిసా నివాసి.

◆ ఇతడు ఒడిసా నుంచి గంజాయిని తెచ్చి కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, బాలానగర్ ప్రాంతాల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. నాలుగు రోజు క్రితం అతని స్వస్థలమైన ఒడిసా లోని కొండ ప్రాంతాల నుంచి గంజాయిని దింగిలించి 8వ తేదీన ఒడిసాలోని మోటు వద్ద బస్సు ఎక్కాడు. 9వ తేదీ 9.30 గంటలకు ఎంజీబీఎస్ వద్ద బస్సు దిగి, అక్కడి నుంచి ఆటో ద్వారా జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ వద్దకు వచ్చాడు. పోలీసులు అనుమానించి అతడిని ప్రశ్నించగా పారిపోయే ప్రయత్నం చేశాడు. అతని వద్ద ఉన్న బ్యాగును పరిశీలించగా 5 కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్, 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్ల తెలిపారు.

క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందనలు



వివిధ క్రీడా పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం అభినందించారు. మన తెలంగాణ క్రీడాకారులు ఇండో నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్–2024కి ఎంపికైన సందర్భంగా అభినందిస్తున్నానని తెలిపారు. నేపాల్ రంగశాల స్టేడియం పోఖారాలో జూన్ 26 నుంచి 30 వరకు పలు రంగాల్లో క్రీడాపోటీలు నిర్వహించారని తెలిపారు. ఖేలో భారత్ యూత్ గేమ్స్ అథ్లెటిక్స్, కరాటే, కబడ్డీ, సిలంబం, యోగా, ఫుట్‌బాల్, ఖోఖో, ఎయిర్ రైఫిల్ షూటింగ్, ఆర్చరీ, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్రికెట్, తైక్వాండో వంటి పోటీలు నేపాల్‌లో జరిగాయని తెలిపారు. ఈ పోటీల్లో క్రీడాకారులు గోల్డ్‌మెడల్, సిల్వర్‌మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించారని తెలిపారు. విద్యార్థులు, యువత తాము ఎంచుకున్న మార్గాల్లో కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఎంచుకున్న మార్గాల్లో నడవాలన్నారు. పట్టుదల, కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. భవిష్యత్‌లో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, జోగిపేట భాస్కర్, యశ్వంత్ పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న కూకట్‌పల్లి విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ వెంకట్‌రెడ్డి, తదితరులు

కూకట్‌పల్లి: జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా 3వేల మంది విద్యార్థులతో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఐదుమందితో ప్రారంభమైందన్నారు. విద్యార్థుల కోసం విద్యారంగ సమస్యలపైనా, సామాజిక సమస్యలపైనా అందరితో కలిసి ముందుండి పోరాడేది తామేనన్నారు. దేశానికి సరైన నాయత్వాన్ని అందించే విధంగా ప్రపంచంలో అతి పెద్ద జాతీయవాద విద్యార్థి సంస్థగా 76వ సంవత్సరంలోకి అడుగు పెట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల క్యాంపస్‌లో సంఘ విద్రోహ శక్తులు, జాతీయ వ్యతిరేక శక్తుల్ని తరిమికొట్టే వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పుణ్య నిర్మాణం సాధించాలనే సంకల్పంతో కొనసాగాలన్నారు. విద్యార్థులంతా విద్యారంగ సమస్యలపై మరింత పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పలిల జిల్లా కన్వీనర్ ప్రతిగౌడ్, స్టేట్ వర్కింగ్ మెంబర్ మనిషా, నగర కార్యదర్శి ధనంజయ్, సంయుక్త కార్యదర్శి రాఘవేంద్ర, మేఘ, ఉదయ్, చరణ్, తేజ, నాగేష్, మురళీ, మణి, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో ప్రగతి కళాశాల విద్యార్థుల ప్రతిభ

కూకట్‌పల్లి: ఎన్‌సీసీలో ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. కళాశాల నుంచి ఇటీవల భారత రక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్ పరీక్షలో పాల్గొన్న 43 మంది విద్యార్థులు ఏ గ్రేడ్‌తో ఉత్తీర్ణులు అయ్యారు. ఈ సందర్భంగా 4వ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండిగ్ అధికారి కల్నల్ ఆశిష్ కుమార్ తిపాఠి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు వారిని అభినందించారు. విద్యార్థుల విజయానికి కారణమైన కళాశాల ఎన్‌సీసీ అధికారి మేజర్ డి. రత్నాజాన్, ప్రిన్సిపాల్, ఆర్మీ అధికారులు, సహ అధ్యాపకులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సీ సర్టిఫికెట్ల పరీక్షలో కూడా సత్తా చాటుతామని ఎన్‌సీసీ విద్యార్థులు అన్నారు.



ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్లతో ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థులు

గురుకుల్ ట్రస్ట్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



గచ్చిబౌలి: గురుకుల్ ట్రస్ట్‌లో పదుల సంఖ్యలో అనుమతి లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. మంగళవారం చందానగర్ సర్కిల్ పరిధిలోని గురుకుల్ ట్రస్ట్‌లోని అయ్యప్ప సొసైటీ, సర్వే ఆఫ్ ఇండియాలో జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో నోటీసులు జారీ చేసిన అధికారులు కొద్ది రోజులుగా కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలతో పదుల సంఖ్యలో వెలసిన అక్రమ నిర్మాణాల స్లాబ్‌లు, పిల్లర్లను నేల మట్టం చేశారు.

తాగి వాహనం నడిపితే ప్రాణాలకే ముప్పు

గచ్చిబౌలి: మద్యం సేవించి వాహనం నడిపితే జరిగే ప్రమాదాలతో ప్రాణాలకే ముప్పు వాటిల్లే అవకాశం ఉందని మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ కె.సత్యనారాయణ అన్నారు. మంగళవారం నాలెడ్జ్ సిటీలోని మాదాపూర్ ట్రాఫిక్ పీఎస్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి తల్లిదండ్రులతో కలిపి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం పడపడం సురక్షితం కాదని, రెండో సారి పట్టుబడితే జైలు శిక్ష పడుతుందన్నారు. ప్రమాదాల్లో చనిపోతే కుటుంబాలు చాలా నష్టపోతాయన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయకుండా కుటుంబ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎన్. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.